మన సాక్షి గొంతుక

శనివారం06 జులై2024

# జననేత పల్లా జన్మదిన వేడుకలు




### బచ్చన్నపేటలో ఘనంగా పల్లా జన్మదిన వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**

బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొనగా వారికి బోడిగం చంద్రారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, కొండి వెంకటరెడ్డి, సాగర్ గౌడ్, కనకయ్య గౌడ్, లు శాలువలతో ఎమ్మెల్యే ను సన్మానించారు. అనంతరం కార్యకర్తలు నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా మరెన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారికి శుభాకాంక్షలు ప్రతి ఒక్కరు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యే,పల్లా తో పోటీపడి ఫోటోలు దిగారు. కొడవటూర్ గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ నాయకులు సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ,కృష్ణంరాజు,ఈదులకంటి ప్రతాపరెడ్డి, సిద్ధిరాం రెడ్డి , అజీమ్, షబ్బీర్, ,బాల్ రెడ్డి, వేణు, మధు ప్రసాద్, గోపి,యాకం, పిఎసిఎస్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




















